www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, 23.04.2023
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 191

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## కవిత బెయిల్ పిటిషన్‌పై
# తీర్పు రిజర్వ్

- కవిత అరెస్ట్ ను సవాల్ చేస్తూ బెయిల్ పిటిషన్
- ఆమె బెయిల్ కు అర్హురాలంటూ అభిషేక్ సింఘ్వీ వాదనలు
- ఆమె రూలింగ్‌లో ఉన్నప్పుడే కేసును ప్రభావితం చేయలేదు
- ఇప్పుడేం చేస్తారంటూ వాదనలు
- లిక్కర్ కేసులో కవిత కింగ్ పిన్
- ఆమె సాక్షులను ప్రభావితం చేస్తారు
- సీబీఐ వాదనలు.. మే 2కు తీర్పు రిజర్వ్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై తీర్పును ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ సీబీఐ స్పెషల్ కోర్టు రిజర్వులో ఉంచింది. ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ తనను అరెస్ట్ చేసినందున అందులో బెయిల్ కోసం కవిత ప్రయత్నిస్తున్నారు. వీటిలో కవిత అరెస్టును సవాల్ చేస్తూ.. రౌస్ అవెన్యూ కోర్టులో వేసిన బెయిల్ పిటిషన్‌పై సోమవారం (ఏప్రిల్ 22) వాదనలు జరిగాయి. కవిత తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. మరోవైపు, సీబీఐ అరెస్ట్ విషయంలో బెయిల్ పిటిషన్‌పై తీర్పును సీబీఐ స్పెషల్ కోర్టు జడ్జి కావేరి భవేజా మే 2వ తేదీకి రిజర్వ్ చేశారు.



కవిత తరఫు నాయవ్యాది వాదనలు వినిపిస్తూ.. మహిళగా కల్వకుంట్ల కవిత బెయిల్‌కు అర్హురాలని వాదించారు. ఆమె అరెస్ట్ నుంచి విచారణ వరకు ఎటువంటి సాక్ష్యం లేదని అన్నారు. కవిత అరెస్ట్‌కు సరైన ఆధారాలు మిగతా 2లో





# పసుపుబోర్డు ఎక్కడ?

- బీజేపీది మోసపూరిత వైఖరి
- బాండ్ పేపర్ రాసిచ్చి దగా
- స్పైసెస్ బోర్డును పసుపుబోర్డుగా చూపించే కుట్ర
- కేంద్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం
- జీవన్ రెడ్డి వ్యవసాయ మంత్రి అవుతారు
- రైతులకు రుణమాఫీ చేసి తీరుతాం
- ఆదిలాబాద్, నిజామాబాద్ జనజాతర సభల్లో సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
నిజామాబాద్ లో ఎంపీ అభ్యర్థిగా ఉన్న జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. నిజామాబాద్ లో పెండింగ్ లో ఉన్న పనులన్నీ చేసే పూచీ తనదే అని హామీ ఇచ్చారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని కూడా త్వరలో తెరిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వీలైతే సెప్టెంబరు 17లోపు చక్కెర కర్మాగారాలను తెరిపించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు. నిజామాబాద్ లో జరిగిన జనజాతర ఎన్నికల ప్రచార సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. గతంలో 2014 ఎన్నికల సమయంలో కవిత ఎంపీగా ఎన్నికకాక ముందు వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి చేయలేదని అన్నారు. అందుకే చైతన్యవంతం గల నిజామాబాద్ రైతులు కవితను, ఆమె జెండాను 100 మీటర్ల లోతులో పాతిపెట్టి.. 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా భయపడే పరిస్థితికి తెచ్చారని అన్నారు. వెనకటికి ఎవడో తాతకు దగ్గు నేర్పినట్లుగా రైతులను మభ్యపెట్టేటట్లుగా స్పైసెస్ బోర్డును పసుపు బోర్డుగా నమ్మబలుకుతున్నారని అన్నారు. నిజామాబాద్ రైతులకు అండగా వారి గళాన్ని పార్లమెంటులో వినిపించడం కోసం జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రభుత్వం ఏర్పడుతుందని.. ఆ ప్రభుత్వంలో జీవన్ రెడ్డి వ్యవసాయ మంత్రి అవుతారని రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒప్పించి మరీ మిగతా 2లో






# ఫ్రీ బస్ తీసేస్తారట

- ఈ విషయం నేరుగా ముఖ్యమంత్రే చెబుతున్నాడు
- కాంగ్రెస్ పార్టీవన్నీ మోసపూరిత హామీలే
- 100 రోజుల్లోనే జనంలో వ్యతిరేకత
- బీఆర్ఎస్ పార్టీకే విజయావకాశాలు ఎక్కువ
- మోడీ పదేండ్ల పాలనలో ధరలు పెరిగాయి
- బండి సంజయ్ కి ఎందుకు ఓటేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
జల సమస్యలే అజెండాగా, కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో సోమవారం (ఏప్రిల్ 22) సిరిసిల్ల పట్టణ క్లస్టర్ స్థాయి సమావేశంలో పాల్గొని పార్లమెంటు ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. "గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చాలా స్థానాల్లో స్వల్ప మెజారిటీ తేడాలో కాంగ్రెస్ విజయం సాధించింది. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై 100 రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకే విజయ అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. కాంగ్రెస్ కు ఓటు మిగతా 2లో




# టికెట్ రాకముందే నామినేషన్

- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు
- మంత్రి పొన్నంతో సహా ముగ్గురు ఎమ్మెల్యేల హాజరు
- హాజరుకాని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి
- అలిగిన ప్రవీణ్ రెడ్డి

వివరాలు 2లో

## ప్రధాని మోదీపై ఈసీకి
# కాంగ్రెస్ ఫిర్యాదు




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై మరోసారి కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. రాజస్థాన్‌లోని జాలోర్‌లో ప్రధాని చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, అవి ఆయన హోదాకు తగవని ఈసీ అధికారులకు తెలిపింది. మిగతా 2లో

## మాధవీలతను హగ్ చేసుకున్న సైదాబాద్ ఏఎస్ఐ సస్పెండ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతను హగ్ చేసుకున్న సైదాబాద్ ఏఎస్ఐపై సస్పెన్షన్ వేటు పడింది. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో సైదాబాద్ ఏఎస్ఐ ఉమాదేవి ఆమెను హగ్ చేసున్నారు. అయితే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా, కోడ్ ఉల్లంఘించిన ఉమాదేవిని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సస్పెండ్ చేశారు.



**రాహుల్ గాంధీది మావోయిస్టు మనస్తత్వం** వివరాలు 2లో

# ఘనంగా పద్మా అవార్డుల ప్రదానోత్సవం

## 5 పద్మవిభూషణ్, 17 పద్మ భూషణ్, 110 పద్మశ్రీ అవార్డుల ప్రదానం

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
భారత గణతంత్ర్య దినోత్సవం వేళ దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ అవార్డులను అందజేసి గౌరవించారు. ఈ ఏడాది మొత్తం 132 'పద్మ' పురస్కారాలను ప్రకటించగా.. వీటిలో 5 పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, మిగతా 2లో





## దుబ్బాకలో చెల్లని రూపాయి..
# మెదక్‌లో చెల్లుతుందా?

- కంచుకోటలో మరోసారి గెలుపు ఖాయం
- వెంకటరామిరెడ్డి జీవితం తెరిచిన పుస్తకం
- ఆయనపై దుష్ప్రచారం చేయడం సరికాదు
- మంత్రి హరీశ్ రావు ఫైర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ఒకరు మతంతో వస్తే.. మరొకరు కులంతో పోటీకి వస్తే.. తాము చేసిన అభివృద్ధిని చూపుతూ ఎన్నికల్లో ప్రజలకు ముందుకు వస్తున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నర్సాపూర్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి ఎరుగని సీటు మెదక్ అని.. బీఆర్ఎస్ కంచుకోటలో మరోసారి గెలుపు ఖాయమన్నారు. దుబ్బాకలో చెల్లని రూపాయి.. ఇప్పుడు మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో చెల్లుతుందా? అని ప్రశ్నించారు. ఒక్కసారి గెలిపిస్తే ఎందుకు గెలిపించాం అని ప్రజలు బాధపడ్డారన్నారు. వెంకటరామ రెడ్డి జీవితం తెరిచిన పుస్తకమని, ఆయనపై దుష్ప్రచారం చేయడం సరి కాదన్నారు. మిగతా 2లో





# పసుపుబోర్డు ఎక్కడ?

**మొదటిపేజీ తరువాయి**

జీవన్ రెడ్డిని వ్యవసాయ మంత్రిని చేసే బాధ్యత నాదే అని అన్నారు. చక్కెర కర్మాగారాన్ని, పసుపు బోర్డును తెచ్చే సత్తా జీవన్ రెడ్డికి ఉందని అన్నారు.

### ఆదిలాబాద్ లోనూ..

అంతకుముందు ఆదిలాబాద్ జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. "త్వరలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం. కొమురం భీం ఆశయ సాధనకు కృషి చేస్తాం. ఇంద్రవెల్లి ప్రాంతంలో స్మృతి వనం నిర్మిస్తాం. కుప్తి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.. కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేశాం. తుమ్మడి హట్టి వద్ద ప్రాణహిత నదిపై చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తాం. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాం. దానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెడతాం. కాంగ్రెస్ ను పడగొట్టిన, ఓడగొడితే పేద ప్రజలకు నష్టం. గల్లీలో ఉన్న కేసీఆర్, ఢిల్లీలో ఉన్న మోదీ మా ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నారు. కేసీఆర్ ను మోదీని వంద అడుగుల లోతులో బొందపెట్టాలి, నడి రోడ్డులో ఉరి తీయాలి అన్నారు. వీళ్లిద్దరూ తోడు దొంగలు. వీళ్ళను బండ కేసి కొట్టాలి.

ఆదిలాబాద్ లో ఇక్కడి విద్యార్థుల కోసం యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. ఆదిలాబాద్ లో సీసీఐ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం. ఆర్టీసీ బస్సులో మహిళకు ఉచిత ప్రయాణం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ది. ఇప్పటిదాకా రూ.1300 కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లించాం. రాజీవ్ ఆరోగ్య శ్రీని కేసీఆర్ రిమ్మ మత్తులో నిర్లక్ష్యం చేశారు. మన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మోదీ కూలగొట్టాలని చూస్తున్నాడు. 40 లక్షల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నాం. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత పథకాన్ని చూసి కేసీఆర్, మోదీ కండ్లు మండుతున్నాయి. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే ఈ పథకాలు అమలు అవుతాయా ఆలోచించండి" అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నది కోమటిరెడ్డేనేమో

- అందుకే ఆయన్ను సీఎం అంటూ రేవంత్ అన్నారనుకుంటా
- రేవంత్.. హామీలు నెరవేరుస్తావా? రాజీనామా చేస్తావా?
- వ్యవసాయ రంగానికే లక్ష కోట్లు కావాలి
- రుణమాఫీ కోసమే దేవుడిపై ఒట్లు పెడుతున్నారు
- 412 హామీలకు ఇంకెతమంది దేవుళ్లపై ఓట్టేస్తారో?
- ప్రజలను మోసం చేసేలా రేవంత్ వ్యాఖ్యలు
- ఆగస్టు వరకు రేవంత్ ఉంటాడో లేదో తెలీదు
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

కేసీఆర్ ఇటీవల 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని అన్నారని.. ఆ మాటలు చూస్తే కేసీఆర్ తో టచ్ లో ఉన్నది కోమటిరెడ్డి వెంకటరెడ్డే.. కావచ్చని, తనకు ఇదే నిజమని అనుమానం కలుగుతోందని బీజేఎల్పీ నేత ఏలేటి మాహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతన్నల గోస అంతా.. ఇంత కాదని, రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి కరువు రాలేదని, కానీ కాంగ్రెస్ వచ్చాక ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిచిపోయిందని, చేతికొచ్చిన ధాన్యాన్ని ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయలేదని, కేంద్రాలు కూడా ఏర్పాటు చేయలేదని ఫైరయ్యారు. పంటలకు గిట్టుబాటు ధర, రూ.500 బోనస్ ఇవ్వకపోగా.. రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. తన మాటలు ఎవరూ నమ్మడం లేదని ముఖ్యమంత్రి భావించి దేవుడిపై ఒట్టు పెడుతున్నారని ఎద్దేవాచేశారు. మహబూబ్ నగర్ వెళ్తే జోగుళాంబ అమ్మవారిపై, భువనగిరి వెళ్తే యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిపై ఒట్టు పెడుతున్నారని సెటైర్లువేశారు. రుణమాఫీ.. చేస్తానని.. ఒక్క హామీ కోసమే ఇన్ని ఒట్టులు పెడుతున్నారని, మరి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 412 హామీలకు ఇంకెంత మంది దేవుళ్లపై ఒట్టు పెట్టాల్సి వస్తుందోనని ఎద్దేవాచేశారు. ప్రతి ఊరు తిరిగి పోచమ్మ, మైసమ్మలపై కూడా ఒట్టు పెడతారేమోనంటూ సెటైర్లు వేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలు అమలవ్వాలంటే.. కేవంల వ్యవసాయ రంగానికే రూ.లక్ష కోట్లు కావాలన్నారు. ఒక్క వ్యవసాయ రంగానికే అంత బడ్జెట్ అవసరమైతే.. స్కూటీలకు, కల్యాణ లక్ష్మి, ఇతర పథకాలకు ఇంకెన్ని లక్షల కోట్లు కావాల్సి వస్తుందన్నారు. ఈ డబ్బులను ఎలా సమకూరుస్తారని ఏలేటి ప్రశ్నించారు. వ్యవసాయ రంగంపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఎంకు బహిరంగ లేఖ పంపిస్తున్నట్లు ఆయన చెప్పారు. రేవంత్.. ఎన్నికల కోసమే.. ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేస్తానంటూ బూటకపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంమత్రి ఈ హామీలు నెరవేరుస్తావా? లేక చేత కాదని రాజీనామా చేస్తావా? అంటూ ఏలేటి సవాల్ విసిరారు. నిజానికి దేవుళ్లపై ఒట్టు పెట్టినప్పుడే నెరవేర్చడం ఆయనకు చేతకాదని అర్థమవుతోందని మహేశ్వర్ రెడ్డి సెటైర్లు వేశారు. రేవంత్ రెడ్డి హైటెన్షన్ వైరు అంటున్నాడని, ముట్టుకోగానే షాక్ రావడానికి ఇదేం మగధీర సినిమా కాదని చురకలంటించారు. ఆగస్టు సంక్షోభం భయంతోనే కోమటిరెడ్డిని సీఎం స్థాయి వ్యక్తి అని రేవంత్ చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీన్ని బట్టి చూస్తే.. రేవంత్ ఏ ఊరికి వెళ్తే.. అక్కడి నేతకు నీవే నెక్స్ట్ సీఎం అని ఆయనతో చెబుతారేమోనంటూ సెటైర్లు వేశారు. రేవంత్ గేట్లు తెరిచామని చెబుతున్నారని, కానీ ఇప్పటి వరకు చేరింది ముగ్గురు మాత్రమేనని పేర్కొన్నారు. రేవంత్ ఎప్పుడు ఏ రంగు మారుస్తాడో ఎవరికీ తెలియదని, టీడీపీలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలే కాంగ్రెస్ లోనూ మాట్లాడుతున్నాడని, అసలు ఆయన ఆగస్టు వరకు రేవంత్ సీఎంగా ఉంటాడో లేదో తెలీదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.



## కవిత బెయిల్ పిటిషన్‌పై
# తీర్పు రిజర్వ్

**మొదటిపేజీ తరువాయి**

లేవని.. ఆధారాలు లేకుండానే కవితను అరెస్ట్ చేశారని సింఘ్వి వాదించారు. ఈడీ కస్టడీలో ఉండగానే ఎందుకు సీబీఐ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారని.. అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. తమ రాజకీయ పార్టీకి కవిత స్టార్ క్యాంపైనర్ అని.. ఇప్పుడు ఆమె ప్రతిపక్షంలో ఉన్నారని వాదించారు. ఆమె పార్టీ రూలింగ్‌లో ఉన్నప్పుడే కేసును ప్రభావితం చేయలేదని గుర్తు చేశారు. ఏడేళ్ల లోపల పడే శిక్ష ఉన్న కేసులో అరెస్ట్ అవసరం లేదని న్యాయవాది వాదించారు.

### సీబీఐ వాదనలు ఇవీ..

కవితకు వ్యతిరేకంగా సీబీఐ వాదనలు వినిపిస్తూ.. లిక్కర్ కేసును కవిత ప్రభావితం చేయగలరని వాదించారు. లిక్కర్ స్కాం కేసులో కవిత కీలకంగా ఉన్నారని.. బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేస్తారని అన్నారు. సాక్ష్యాలను ధ్వంసం చేసే అవకాశం ఉందని కూడా కోర్టుకు తెలిపారు. లిక్కర్ కేసులో కవిత కింగ్ పిన్ అని.. కవితకు బెయిల్ ఇవ్వొద్దని అన్నారు.

లిక్కర్ స్కాం కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి తీహార్ జైలులో కవిత ఉన్నారు. మళ్లీ ఏప్రిల్ 11వ తేదీన సీబీఐ కూడా అదే కేసులో కవితను అరెస్టు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఏప్రిల్ 23వ తేదీ వరకు కవిత తీహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉండనున్నారు. ఈ రెండు కేసుల్లో బెయిల్ కోసం కవిత కోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ కావేరి భవేజా ధర్మాసనం సోమవారం తీర్పును రిజర్వు చేసింది.

## దుబ్బాకలో చెల్లని రూపాయి..
# మెదక్‌లో చెల్లుతుందా?

**మొదటిపేజీ తరువాయి**

మంచి వ్యక్తి, మానవతా వాది పేదలను కుటుంబ సభ్యులుగా చూశారన్నారు. 20ఏళ్లు సేవ చేసి ప్రజల హృదయాలు గెలిచారన్నారు. భూసేకరణ ఆయన ఇంటి కోసం చేయలేదని.. దేశంలోనే బెస్ట్ ఆర్అండ్ఆర్ కాలనీని నిర్మించారన్నారు. నిర్వాసితులకు మంచి ప్యాకేజీ ఇప్పించారన్నారు. మండుటెండల్లో గోదావరి నీటి గలగల పారాయన్నారు. లక్షల ఎకరాల్లో పంట పండిందని.. దాని వెనుక వెంకట్రామ రెడ్డి చెమట చుక్కలు ఉన్నాయన్నారు. ఈ రోజుల్లో చాలా జిల్లాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలో బీఆర్ఎస్‌కి మెజార్టీ వచ్చిందన్నారు. రఘునందన్ మంచి చేస్తే ఎందుకు ఓడించారన్నారు. మొన్న ప్రభుత్వ ఉద్యోగులను ఏడిపించారన్నారు. బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

వెంకట్రాంరెడ్డి నీళ్లు ఇవ్వడం తప్పు, ఆయన చేసింది తప్పు అయితే ఓడించాలని.. మంచి అయితే గెలిపించాలని కోరారు. ప్రజలు ఈ విషయం మీద చర్చ చేయాలన్నారు. డబ్బులు సంపాదించదానికి రాజకీయాల్లోకి రాలేదన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. వడ్లు కొనాలి అంటే నూకలు బుక్కుర్రి అని బీజేపీ వాళ్లు అన్నారని.. పీయూష్ గోయల్ ఏం ముఖం పెట్టుకొని తెలంగాణలో ఓటు అడిగేందుకు వచ్చావన్నారు. బీజేపీ రైతులకు చేసిన ఒక్క మేలు ఉందా..? రఘునందన్ సమాధానం చెప్పాలన్నారు. నల్ల చట్టాలు తెచ్చి 700 మంది రైతులను చంపింది బీజేపీ అని విమర్శించారు. వ్యవసాయానికి మద్దతు ధర తెస్తామని రైతులను మోసం చేసిందన్నారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తామని మాట తప్పారన్నారు. తెలంగాణ ప్రజలు ఎందుకు బీజేపీకి ఓటెయ్యాలని ప్రశ్నించారు.

బీసీలకు మంత్రిత్వశాఖ పెట్టమంటే అన్యాయం చేశారన్నారు. వర్గీకరణ చేస్తున్నామని దళితులను మోసం చేశారన్నారు. పార్లమెంట్ ఎందుకు బిల్లు పెట్టలేదన్నారు. మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదని.. ఉమ్మడి జిల్లాకు కేసీఆర్ మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చారన్నారు. 157 ఇస్తే తెలంగాణకు ఒక్కటి ఇవ్వలేదన్నారు. తెలంగాణపై బీజేపీకి సవతి తల్లి ప్రేమ అని.. మొదటి దశలో తెలంగాణకు ఎందుకు బుల్లెట్ ట్రైన్ ఇవ్వలేదన్నారు నిలదీశారు. ఏం చెప్పి ఇక్కడ ఓటు అడుగుతారు బీజేపీ వాళ్లు సమాధానం చెప్పాలన్నారు. రూ.13 లక్షల కోట్లు బడా కంపెనీలకు మాఫీ చేశారని.. రైతులకు మాత్రం రూపాయి మాఫీ చేయలేదన్నారు. ఎన్నిగోబెల్స్ ప్రచారం చేసిన మెదక్ ఎంపీగా వెంకటరామరెడ్డి గెలుపు ఖాయమన్నారు. బీజేపీ వాళ్లు ఓటమి భయంతో ఫేక్ వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని.. ప్రజలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని మోదీపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

**మొదటిపేజీ తరువాయి**

ఓ వర్గం ప్రజలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ నేతల బృందం అభిప్రాయపడింది. అలాంటి వ్యాఖ్యలను అన్ని పార్టీలు ఖండించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఎన్నికల వేళ మరోసారి ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయకుండా మోదీకి సూచనలు చేయాలని ఈసీని కోరింది. ఈ అంశంపై సోమవారం మధ్యాహ్నం ఈసీ ఉన్నతాధికారులతో భేటీ అయిన కాంగ్రెస్ నేతల బృందానికి సీనియర్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వీ సారథ్యం వహించారు. ఎన్నికల సంఘం అధికారులతో సమావేశం తర్వాత పూర్తి వివరాలను అభిషేక్ మను సింఘ్వీ మీడియాకు తెలియజేశారు.

### చేతులెత్తి మొక్కుతున్నాం.. ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకోండి : సింఘ్వీ

"దేశ ప్రధాన మంత్రిగా మోదీని మేం గౌరవిస్తాం. ఎంత పెద్ద పదవిలో ఉంటే బాధ్యత అంతగా పెరుగుతుంది. చాలా జాగ్రత్తగా పదాలను వాడాల్సి ఉంటుంది. ప్రధాని మోదీ రాజస్థాన్ ప్రచార సభలో అలాంటి దారుణ వ్యాఖ్యలు చేస్తారని మేం ఊహించలేదు. వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని చేతులు జోడించి ఆయనను కోరుతున్నాం" అని అభిషేక్ మను సింఘ్వీ అన్నారు.

"ప్రధాని మోదీ ప్రసంగంలోని నాలుగైదు అంశాలపై మాకు తీవ్ర అభ్యంతరం ఉంది. మొదటిది ఆయన ప్రసంగంలో ఓ వర్గం పేరును ప్రస్తావించారు. ఆ వర్గం వారిని కించపరిచేలా మాట్లాడారు. ఆ వర్గానికే నిధుల కేటాయింపులు జరుగుతున్నాయనే తప్పుడు వాదనను తెరపైకి తెచ్చారు. ఆ మైనారిటీ వర్గానికి నిధుల కేటాయింపు వల్ల మెజారిటీ వర్గానికి అన్యాయం జరుగుతోందనే భ్రమను ప్రజల్లో కల్పించారు. హిందూ వర్గానికి అద్దంపట్టే మంగళసూత్రాన్ని ప్రసంగంలో ప్రస్తావించడం ద్వారా మతపరమైన అంశాన్ని ఎన్నికల ప్రచారంలో మోదీ వాడారు. ఇది ఎన్నికల కోడ్‌కు విరుద్ధం" అని అభిషేక్ మను సింఘ్వీ చెప్పారు. "ఎన్నికల కోడ్ నిబంధనలను అందరికీ వర్తింపజేసినట్టే.. ప్రధాని మోదీకి కూడా వర్తింపజేయాలి. హోదాను పట్టించుకోకుండా తప్పును తప్పుగా చూసి కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ వివరాలన్నీ తాము ఈసీ అధికారులకు అందించామని చెప్పారు సింఘ్వీ.

### బీజేపీపై మరో 16 ఫిర్యాదులు

**ప్రధాని మోదీపై ఫిర్యాదుతో పాటు కాంగ్రెస్ ప్రతినిధి బృందం బీజేపీపై మరో 16 ఫిర్యాదులను కూడా సమర్పించింది. వీటిపై విచారణ జరిపి అధికార పార్టీపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ)లో సభ్యుల పోస్టులు 2023 ఆగస్టు నుంచి ఖాళీగా ఉంటే.. ఎన్నికల వేళ భర్తీ చేయడంపైనా ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది.**

# ఫ్రీ బస్ తీసేస్తారట



**మొదటిపేజీ తరువాయి**

వేయకపోతే ఫ్రీ బస్సు తీసేస్తాం అంటున్నరు. ప్రజలు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ మోసపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ కు చేసిందేమీ లేదు. ఐదేళ్లలో ఒక్క పాఠశాల, ఒక్క కళాశాల తీసుకొచ్చాడా? ఒక్క గుడి కట్టాడా? ఒక్క పరిశ్రమనైనా తీసుకొచ్చారా? ఒక్క రూపాయి పని చేయని బండి సంజయ్ కు ఓట్లు అడిగే అర్హత లేదు. మోదీ పదేళ్ల పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి. తెలంగాణకు ఏమీ చేయని బీజేపీకి, కరీంనగర్ కు నయాపైసా పని చేయని బండి సంజయ్ కు ఓటు ఎందుకు వేయాలో ప్రజల్లో చర్చ పెట్టాలి. రాష్ట్రంలో 8 నుంచి 10 స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచే ఛాన్స్ ఉందని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు వలన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 10న కేసీఆర్ రోడ్ షో సిరిసిల్లలో ఉంటుంది. ప్రతి కార్యకర్త తరలివచ్చి విజయవంతం చేయాలి. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం లబ్ధి పొందిన నాయకులు పార్టీని వీడి వెళ్తున్నారు. కష్టకాలంలో నా వెంట నిలిచిన మీకు నేను అండగా ఉంటాను. భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ గెలుపు కోసం కష్టపడతాను. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారు, కాంగ్రెస్ లో చేరని వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారు. ఎవరు కూడా అధైర్యపడాద్దు అందరికి అండగా ఉంటాను" అని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# టికెట్ రాకముందే నామినేషన్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కరీంనగర్ లోక్ సభ స్థానం నుండి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న వెలిచాల రాజేందర్ రావు సోమవారం తన నామినేషన్ పత్రం దాఖలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు, చొప్పదండి శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం తదితరులతో కలిసి నామినేషన్ పత్రాన్ని ఆయన జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి అందజేశారు. నామినేషన్ దాఖలకు ముందు రాజేందర్ రావు స్థానిక వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఏడు నియోజకవర్గాలకు సంబంధించి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు వెంటరాగా, డప్పు చప్పుళ్ళు, ఊరేగింపు మధ్య ఆయన రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. ఎండలను లెక్కచేయకుండా కరీంనగర్ లోకసభ పరిధిలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ గౌడ్ , ఆరెపల్లి మోహన్ , కరీంనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### అభ్యర్థి ఎవరో తేల్చని కాంగ్రెస్

కరీంనగర్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న వెలిజాల రాజేందర్ రావు సోమవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసినా, కాంగ్రెస్ అధిష్టానం మాత్రం నేటి వరకు తమ అభ్యర్థి ఎవరో తేల్చలేకపోయింది. నేటి వరకు పార్టీ అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో, కాంగ్రెస్ నేతలు రాజేందర్ రావును అధికారిక అభ్యర్థిగా ప్రకటించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏడు నియోజకవర్గాల కాంగ్రెస్ శ్రేణులు, ఆ పార్టీ జెండాలతో ఊరేగింపు జరిపి నామినేషన్ దాఖలు చేసినా, మంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ఎక్కడ ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా పేర్కొనకపోవడం విశేషం. అయితే రాజేందర్ రావ్ కాంగ్రెస్ అభ్యర్థిగానే తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

### హాజరుకాని అలిగిరెడ్డి...

కరీంనగర్ లోకసభ స్థానాన్ని ఆశిస్తున్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి సోమవారం నాటి రాజేందర్ రావ్ నామినేషన్ కార్యక్రమానికి హాజరు కాలేదు. రెండు రోజుల క్రితం హుస్నాబాద్ కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి కూడా ఆయన డుమ్మా కొట్టారు. నామినేషన్ల దాఖలకు మరో మూడు రోజుల గడువు ఉండడం, నేటికీ ఏఐసీసీ కరీంనగర్ పార్టీ అభ్యర్థిని అధికారికంగా ఖరారు చేయకపోవడంతో ప్రవీణ్ రెడ్డి వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నారు. టికెట్ వ్యవహారంపై, రాజకీయ మార్పుపై ఇప్పటికిప్పుడు స్పందించడానికి ఆయన నిరాకరించారు.

### అసలేం జరుగుతోంది...

లోకసభ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పార్టీ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమానికి స్వయంగా హాజరవుతున్నారు. వారికి మద్దతుగా ఆయా నియోజకవర్గ కేంద్రాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలలో పాల్గొంటూ, పోటీలో ఉన్న అభ్యర్థులకు నైతిక మద్దతు అందించడంతోపాటు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పంపుతున్నారు. వాస్తవానికి ఉత్తర తెలంగాణలో కరీంనగర్ లోకసభ స్థానం ఎంతో కీలకమైంది. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన ఈ స్థానం నుండి పార్టీ అభ్యర్థినే ఇప్పటివరకు ఎంపిక చేయకపోవడం ఆసక్తికరమైన పరిణామం కాగా, అభ్యర్థి నామినేషన్ ప్రక్రియలో ముఖ్యమంత్రి పాల్గొనకపోవడం పలు సందేహాలను రేకెత్తిస్తోంది. మంత్రి పొన్నం, ముఖ్యమంత్రి రేవంత్ మధ్య పొత్తు పోసగడం లేదా? అనే మీమాంసను రేకెత్తిస్తోంది.

### రేవంత్ సూచనను కాదన్నందుకేనా..?

వాస్తవానికి కరీంనగర్ లోకసభ స్థానం నుండి ప్రవీణ్ రెడ్డి అభ్యర్థిత్వం వైపే ముఖ్యమంత్రి మొగ్గు చూపారు. అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పేరు మాత్రమే ఏఐసీసీ ప్రతిపాదనకు వెళ్లేలా, రాష్ట్ర పార్టీ నేతలకు సూచన చేశారు. తనకోసం సీటు త్యాగం చేసిన ప్రవీణ్ రెడ్డి అభ్యర్థిత్వానికి పొన్నం మద్దతుగా నిలుస్తారని భావించారు. అయితే జిల్లా మంత్రి అనూహ్యంగా చక్రం తిప్పారు. పార్లమెంట్ పరిధిలోని మరో ముగ్గురు శాసనసభ్యుల మద్దతు కూడగట్టి వెలిచాల రాజేందర్ రావ్ అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. దీంతో ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రికి మధ్య సయోధ్య దెబ్బతిన్నదనే ప్రచారం సాగుతోంది.

### ఏఐసిసి నిర్ణయం..

**అయితే ఏఐసిసి నిర్ణయమే శిరోధార్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్తున్నారు. పార్టీ కరీంనగర్ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేసినా, గెలిపించుకుంటామని చెప్తున్నారు. ఇప్పటికీ అభ్యర్థి ఖరారు కానీ పరిస్థితుల్లో పొన్నం ఎన్నికల దిశగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఏడు నియోజకవర్గాల పరిధిలో సమావేశాల నిర్వహణ పూర్తి చేశారు. ఆ సమావేశాలకు తన వెంట వెలిచాల రాజేందర్ రావును వెంట తీసుకువెళ్లారు. కాగా.. సోమవారం నాటి నామినేషన్ కార్యక్రమానికి ఆయనే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడ అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి కనిపించలేదు. ప్రచారానికి పెద్దగా సమయం లేకపోవడం, అభ్యర్థి ఎంపిక నేటికీ తెమలక పోవడం, దీంతో లోక సభ ఎన్నికల్లో తమ పాత్ర ఏమిటో తెలియక కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.**

## రాహుల్ గాంధీది మావోయిస్టు మనస్తత్వం

- నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై విచారణ జరపగలరా?
- దేశ వనరులపై మైనార్టీలకు హక్కు ఉందని గతంలో మన్మోహన్ సింగ్ అన్నారు
- కాంగ్రెస్ పార్టీవి ఓటు బ్యాంక్ రాజకీయాలు
- బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లక్ష్యంగా కాషాయ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. రాహుల్ గాంధీకి మావోయిస్ట్ ఆలోచనా విధానం ఉందని బీజేపీ ఎంపీ రవి శంకర్ ప్రసాద్ ఆరోపించారు. దేశంలో ప్రతి ఒక్కరి ఆస్తులపై విచారణ చేస్తానని చెబుతున్న రాహుల్ నేషనల్ హెరాల్డ్ స్కామ్‌లో తాను కూడబెట్టిన ఆస్తులపై విచారణ జరిపించగలరా అని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పదేపదే మైనారిటీల గురించి ప్రస్తావించిందని, దేశ వనరులపై ముందుగా మైనారిటీలకు తొలి హక్కు ఉందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గతంలో అన్నారని పేర్కొంది. ముస్లింలకు అధిక రిజర్వేషన్లు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీలో ఏపీలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ తగ్గించిందని అన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు అసంబద్ధమని హైకోర్టు ఆ నిర్ణయాన్ని రెండుసార్లు కొట్టివేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్, విపక్ష ఇండియా కూటమి ఓట్ల కోసం ఎంతదూరమైనా వెళతారని ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని విమర్శించారు. మరోవైపు నరేంద్ర మోదీ ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అందరి బాగు కోసం పాటుపడుతోందని వివరించారు.

## ఘనంగా పద్మా అవార్డుల
# ప్రదానోత్సవం

**మొదటిపేజీ తరువాయి**

110 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. సోమవారం సాయంత్రం దాదాపు సగం మందికి పురస్కారాలు ప్రదానం చేశారు. మిగతావారికి వచ్చే వారం ఇచ్చే అవకాశం ఉంది. మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ (మరణానంతరం) తరఫున ఆయన కుటుంబసభ్యులకు పద్మవిభూషణ్ అవార్డును అందజేశారు. సినీనటుడు మిథున్ చక్రవర్తి, మాజీ గవర్నర్ రామ్‌నాయక్, ప్రముఖ గాయని ఉషా ఉథుప్ పద్మభూషణ్ పురస్కారం స్వీకరించగా.. తెలంగాణలోని నారాయణపేటకు చెందిన బుర్ర వీణ వాయిద్య కళాకారుడు దాసరి కొండప్ప రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో పాటు పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పట్నం సునీతకు మద్దత్తుగా తరలిన పార్టీ నేతలు

**ఎల్బీ నగర్ విశాలభారతి:** మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డి నామినేషన్ వేయుచున్న సందర్భంగా నిర్వహించుచున్న బహిరంగ సభకు ఎల్ బీ నగర్ నియోజకవర్గం పార్టీ ఎన్నికల కార్యాలయం వద్ద నుండి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్ బీ నగర్ ఇంచార్జి మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో వేలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తరలివెళ్లిన వారిలో ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, యస్ వి కృష్ణ ప్రసాద్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మిద్దెల జితేందర్, సామ రమణా రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, మల్లారపు శాలిని, బద్దుల వెంకటేష్ యాదవ్, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్,మంజుల రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, వరలక్ష్మి,కత్తుల రాంబాబు, వెంకట కృష్ణ, రాజు గౌడ్, పురుషోత్తం, శ్రీధర్ గౌడ్, వట్టెపు యాదయ్య, రాములు, కోటగిరి ఉషారాణి, సరస్వతి, అనసూయ గౌడ్, చరణ్, రాజశేఖర్, ఆశోక్ గౌడ్ తదితరులున్నారు.





## రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గెలిచే మొదటి పార్లమెంట్ సీటు మెదక్

- సమన్వయంతో పని చేద్దాం.. రికార్డు మెజారిటీ అందిద్దాం..
- సంక్షేమ పథకాలకు పాతర వేసిన రేవంత్ సర్కార్
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:** తెలంగాణ ప్రజలు ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి అధికారం అందిస్తే, ఐదు నెలల పాలనలో సంక్షేమ పథకాలకు పాతర వేస్తూ.. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు..రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయానికి కార్యకర్తలు నాయకులు, సమన్వయంతో పనిచేసి పటాన్ చెరు నియోజకవర్గం నుండి రికార్డు మెజార్టీ అందించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు డివిజన్ మరియు పటాన్ చెరు మండల మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి మూడుసార్లు బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిందని, ఇదే స్ఫూర్తితో లోక్ సభ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు పాండు, డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమార్ గౌడ్, మెరాజ్ ఖాన్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్ చేరికలు

- టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్

**మేడిపల్లి,విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ ఇక మునిగిపోయే నావా అని అ పార్టీకి మనుగడ లేకనే అ పార్టీ నేతలు అనేక మంది కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ 12,22,13వ డివిజన్ల కార్పొరేటర్లు అమర్ సింగ్,భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,తూంకుంట్ల ప్రసన్న లక్ష్మీ శ్రీధర్ రెడ్డిల
ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన జరిగిన సభలో వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ చేరికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్,మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి,పట్నం రినిష్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు చేరికల కమిటీ వేముల మహేష్ గౌడ్,వంగేటి ప్రభాకర్ రెడ్డి లు పాల్గొని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మిగిల్చిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీది గడిచిన చరిత్ర అని త్వరలోనే అ పార్టీ మునిగి పోవాడం ఖాయమని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలోకి వస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ సర్కారు తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఇప్పుడు ఏం ముఖం పెట్టుకుని మళ్ళీ తెలంగాణలో ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.మల్కాజిగిరి పార్లమెంట్ ను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కార్పొరేటర్లు ,కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళానాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భువనగిరి గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ నామినేషన్ కార్యక్రమానికి తుర్కయంజాల్ నుంచి గులాబీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలవిగాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను మభ్యపెడుతోందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలన్నారు.భువనగిరి గడ్డపై బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. నామినేషన్ కు తరలివెళ్లిన వారిలో కందాడ లక్ష్మా రెడ్డి, సామ సంజీవ రెడ్డి, చెవుల దశరథ, కాకుమాను చిన్నయ్య, బొడ్డు శ్రీను, గౌని రాజు గౌడ్, బద్ధం వెంకట్ రెడ్డి, వస్పరి బాబయ్య, వట్నాల ధనుంజయ్ గౌడ్, సిలోజు రాజు చారి, తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఈ నెల 25 నుంచి ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారం

- పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీలు, ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం
- ఎన్నికల ప్రచార పర్వం వివరాలు వెల్లడి

**పటాన్ చెరు,విశాలభారతి:** మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు చిట్కుల్ ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీసులో మెదక్ పార్లమెంటు పరిధి అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నేతల సమావేశం సోమవారం నిర్వహించారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, టీఎస్ఐఐసీ చైర్మన్, డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సిద్దిపేట పూజల హరి కృష్ణ, గజ్వేల్ ఇంచార్జీ నర్సారెడ్డి, నర్సాపూర్ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, దుబ్బాక ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పటాన్ చెరు ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, ఎన్నికల కోఆర్డినేటర్ అశోక్ గౌడ్, మహిళా నాయకురాలు సుహాసిని, ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి పలు సలహాలు సూచనలు చేశారు. అలాగే వారివారి నియోజకవర్గాల్లో చేయాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. మండలాలు, గ్రామస్థాయిలో కమిటీలను వేసుకుని, పార్టీ పటిష్టతకు ముందుకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించారు. ఏడు రోజుల్లో ఏడు నియోజకవర్గాలు కవర్ అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అందులో ఒక నియోజకవర్గంలో పర్యటిస్తే నాలుగు మండలాలు తిరిగే విధంగా కార్యాచరణను రూపొందించారు. తరువాత రెండో విడతలో మిగతా మండలాల్లో ప్రచారం పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించారు. మధ్య మధ్యన రోడ్ షోలు కూడా ఏర్పాటుకు నేతలు నిర్ణయించారు. ఈ సమావేశంలో మెదక్ పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఇన్చార్జిలతోపాటు మండల బ్లాక్ కాంగ్రెస్, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



**నియోజకవర్గాల వారీగా మొదటి విడత ప్రచారం వివరాలు..**

ఈనెల 25వ తేదీన నర్సాపూర్, సిద్దిపేట 26, దుబ్బాక 27, పటాన్ చెరు 28, గజ్వేల్ 29, సంగారెడ్డి 30, మెదక్ మే నెల ఒకటో తేదీన నిర్వహించనున్నారు.

**రెండో విడత ప్రచారం..**

మే నెల 2తేదీన సిద్దిపేట, నర్సాపూర్ 3న, దుబ్బాక 4న, పటాన్ చెరు 5న, గజ్వేల్ 6న, సంగారెడ్డి 7న, మెదక్ 8వ తేదీన నిర్వహించనున్నారు.

**చరిత్ర తిరగరాయాలే..**
**- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

ఈ పార్లమెంట్ ఎన్నికలలో..25 ఏళ్ల చరిత్రను తిరగరాయాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజును గెలిపించి, అన్ని పార్టీలకు కంగు తినిపించాలని సూచించారు. ఈ పార్లమెంటు ఎన్నికలు చాలెంజ్ గా తీసుకుని సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించుకుని, బిజెపిని ఖతం పట్టించాలని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ..ముఖ్య నేతలంతా కిందిస్థాయి నాయకులను సమన్వయం, కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయితే అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి పథకాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## హైస్కూల్ పూర్తవగానే లా మొదలుపెట్టండి మరి

- సుప్రీంకోర్టు తీవ్ర అసహనం
- ఇంటర్ తర్వాత మూడేండ్ల లాకు అనుమతి ఇవ్వాలంటూ పిటిషన్
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం
- ప్రస్తుత విధానం బాగానే ఉందని కామెంట్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి పూర్తవగానే ఐదేళ్లకు బదులుగా నేరుగా మూడేళ్ల లా కోర్సు (ఎల్ఎల్‌బీ) చదివేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ఇంటర్ తర్వాత మూడేళ్ల కోర్సు కరెక్టు కాదని, ప్రస్తుత కోర్సు విధానం సరిగ్గానే ఉందని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. కాగా, ప్రస్తుతం డిగ్రీ పూర్తి చేసినవారు మాత్రమే నేరుగా మూడేళ్ల లా కోర్సులో చేరేందుకు అవకాశం ఉంది. ఇంటర్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులైనవారు లా చదవాలంటే ఐదేళ్ల కోర్సులో చేరాల్సి ఉంటుంది. అయితే, ఇంటర్ తర్వాత నేరుగా మూడేళ్ల కోర్సులో చేరడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీని నియమించేలా కేంద్రం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించాలని కోరుతూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ పిటిషన్ దాఖలు చేశారు. మేధావులైన విద్యార్థులు మూడేళ్లలోనే న్యాయవాద కోర్సును పూర్తి చేయగలరని, ప్రస్తుత విధానం వల్ల అయిదేళ్ల కోర్సుతో వారికి సమయం వృథా అవుతుందని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనివల్ల పేదలు, ముఖ్యంగా అమ్మాయిలు ఇబ్బంది పడుతున్నారని కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. 'మూడేళ్లు కూడా ఎందుకు..? హైస్కూల్ పూర్తవగానే నేరుగా లా ప్రాక్టీస్ మొదలు పెట్టేయండి' అని వ్యాఖ్యానించింది. పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వాస్తవానికి న్యాయవిద్యకు ఐదేళ్ల కోర్సు కూడా తక్కువే. అయితే ప్రస్తుత విధానం సరిగ్గానే పనిచేస్తోంది. దీనిపై ఆలోచించడానికి ఏం లేదు. ఇక ప్రస్తుతం జిల్లాస్థాయి న్యాయవ్యవస్థల్లో 70 శాతం మంది మహిళలు ఉన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది ఇందులో చేరుతారు' అని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని పిటిషనర్‌ను ఆదేశించింది.



## కంటోన్మెంట్ నియోజకవర్గంలో మైనంపల్లి మార్క్

**విశాలభారతి,కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ లో కాంగ్రెస్ బలపడుతోంది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు తన మార్కు చూపుతూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. గ్రేటర్ లో పార్టీని పటిష్టం చేస్తూనే,పార్టీ లోకి స్థానిక నేతలను కాంగ్రెస్ లో చేర్చుతున్నారు.బీజేపీ,బీఆర్ఎస్ కు చెందిన పలువురు నేతలు హస్తం గూటికి చేర్చుకుని చెపకింద నీరుగా తన పానితాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం పరోక్షంగా పని చేస్తున్నారు. స్థానిక వార్డ్ 5 కు చెందిన తెలుకుంట్ల సతీష్ బీఆర్ఎస్ నుంచి హస్తం గూటికి చేరారు. గతంల్ దివంగత నేత సాయన్న,లాస్య గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. వైశ్య వర్గానికీ చెందిన ఆయన సుమారు 50 వేల ఓటర్లను ప్రభావితం చేశానున్నారు. వార్డ్ 5కు ప్రెసిడెంట్ గా పని చేస్తూనే, నియోజకవర్గంలోని పలు కాలనీలోనివారికి సుపరిచితులు. సమస్య ఎక్కడ ఉన్నా అక్కడ వాల్లిపోవడం తెలుకుంట్ల ప్రత్యేకం. కాగా ఈసారి ఉప ఎన్నికల్లో సతీష్ ఎఫెక్ట్ కచ్చితంగా ఉంటుందని కాంగ్రెస్ నేతలు మైనంపల్లి,శ్రీగణేష్ బలంగా నమ్ముతున్నారు. గతంలో టీడీపీ,నిన్నటి వరకు బీఆర్ఎస్ లో క్రియాశీల పాత్ర పోషించిన ముప్పిడి మధుకర్ బీఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్ లో చేరడంతో ఆ పార్టీకి భారీషాక్ తగిలింది. గత ఎన్నికల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యేగా పోటీ చేసిన మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు కోసం శత విధాలుగా కృషి చేశారు. వార్డ్ 1లో ముప్పిడికి మంచి పట్టుంది. మాటతో ఓటర్లను అక్కట్టుకోవడం అయనక ప్రత్యేకం కాగా ఈఉప ఎన్నికల్లో పార్టీ మారడంతో బీఆర్ఎస్ కు తీరని నష్టం అని చెప్పక తప్పదు. తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు ప్రభు కుమార్ గుప్త సుదీర్ఘ కాలం బీర్ ఆర్ఎస్ కోసం పని చేశారు. తెలంగాణ రాష్ట్రము సిద్దించిన తర్వాత తనకు గుర్తింపు వచ్చింది.. కానీ తర్వాత పార్టీ కోసం పనిచేశారు. సాధన ఎన్నికల్లో బీ ఆర్ఎస్ అధికారం లోకి రాలేదు. ఐనా పార్టీ కోసం పనిచేశారు.కానీ కొద్ది రోజులుగా పార్టీలో అసంతృప్తిగా ఉన్న ఆయన ఉప ఎన్నికల్లో ఉద్యమ కారులకు న్యాయం చేయాలి, ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కానీ మాజీ సీఎం కెసిఆర్,కేటీఆర్ సాయన్న కుటుంబంకు అవకాశం కల్పించడంతో బీ ఆర్ ఎస్ ను వీడేందుకు సిద్ధం అయ్యారు.ఇటువంటి సందర్భంలో కాంగ్రెస్ నేతలు మైనంపల్లి, శ్రీగణేష్ వారిని సంప్రదించడంతో హస్తం గూటికి చేరారు. ఈ నేతలు ఉప ఎన్నికల్లో కచ్చితంగా 50 వేలఓట్లను ప్రభావం చూపే అవకాశం కనిపిస్తుంది. కాంగ్రెస్ కు కలిసి వస్తుందని పక్క సమాచారం ఆ నేతలకు ఉంది. శ్రీగణేష్ గెలుపు ఖాయం అని ధీమా వ్యకం చేశారు.. ఉప ఎన్నికల్లో ఈ నేతల ప్రభావం ఏమేరకు ఉంటుందో లేదో తెలియాలి అంటే ఫలితాలు వచ్చే వరకు ఎదురు చూడాల్సి ఉంది.



## ఉస్మానియా ఖ్యాతిని మరింతగా పెంచారు

- ఓయూ విసి రవిందర్ యాదవ్
ఐఏఎస్ ఎంపిక అయిన వారికి సత్కారం.
- డెరైక్టర్ ప్రో.కొండ నాగేశ్వర్ రావు

**సికింద్రాబాద్,విశాలభారతి:** ఇటీవలే సివిల్స్ ఫలితాల్లో ఐఏఎస్ కు ఎంపికైన వారికి ఓయూ వీసీ ప్రో. రవిందర్ సోమవారం ఆయన కార్యాలయంలో సత్కరించారు. 2023 సివిల్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 82వ ర్యాంకు సాధించిన మెరుగు కౌషిక్, 545వ ర్యాంకు సాధించిన నరేంద్ర పడాల్ లు ఉస్మానియా ఖ్యాతిని మరింత ఇనుమడింపజేశారని ప్రో. రవిందర్ అన్నారు. సమాజానికి అవసరమైన సేవలను అందించటంలో తమదైన మార్కును చూపించాలని అదే సందర్భంలో ఉస్మానియా విద్యార్థులకు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఉస్మానియా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండాలని ఆకాంక్షించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి నరేంద్ర పడాల్, ఇంజినీరింగ్ కళాశాల నుంచి మెరుగు కౌషిక్ లు ఈ ఘనత సాధించటం ఓయూకు కూడా గర్వకారణమని చెప్పారు. ఈ సందర్భంగా సివిల్స్ సాధించిన ఇద్దరినీ ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్ అధికారులకు పరిచయం చేశారు. తమ విజయగాథలను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఓయూ విద్యార్థులతో పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. సివిల్స్ సహా ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఓయూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేసేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉంటామని కౌషిక్, నరేంద్ర పడాల్ లు చెప్పారు.

## టీటీసీ కోర్సు దరఖాస్తులకు ఆహ్వానం

- నేటి నుంచి స్వీకరణ
- ఈనెల 30 వరకు గడువు
- మే 1 నుంచి కోర్సు ప్రారంభం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

వేసవి సెలవుల్లో భాగంగా 18 ఏండ్లు నిండిన యువతకు 42 రోజుల పాటు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు సమ్మర్ ట్రైనింగ్ క్లాసులు ఇవ్వనున్ఉనట్లు ప్రభుత్వ పరీక్ష విభాగం డైరెక్టర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏండ్లు నిండి 45 ఏండ్ల లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మంగళవారం నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఈనెల 30వ తేదీ వరకు అప్లికేషన్ కు అవకాశం కల్పించారు. కాగా మే 1 నుంచి జూన్ 13 వరకు(42) రోజుల పాటు క్లాసులు జరుగుతాయన్నారు. ఈ కోర్సును హైదరాబాద్, హన్మకొండ, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్ జిల్లాలో ఈ కోర్స్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కనీస విద్యార్హత పదో తరగతి, ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలని లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి తత్సమానమైన అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు www.bse.telangana.gov.in వెబ్ సైట్ నుంచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఆయా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాలను సంప్రదించవచ్చని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ కు సంబంధించి ఫలితాలను www.bse.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా చూసుకోవాలని అధికారులు స్పష్టంచేశారు. అభ్యర్థులు సంబంధిత వెబ్ సైట్ నుంచి తమ రోల్ నెంబర్, పుట్టిన తేదీని ఎంట్రీ చేస్తే పాస్ సర్టిఫికెట్ పొందవచ్చని పేర్కొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com



# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

- ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**పాలకీడు, విశాలభారతి:** గుండెబోయిన గూడెం లోని సిపిఐ కార్యాలయం రైతుభవన్ లో సిపిఐ పార్టీ ప్రజా సంఘాల ముఖ్యులతో కలిసి మాట్లాడుతూ.. అమెరికా నగరం" హే, " మార్కెట్లో 1886 మే 1 చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య, సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన 8 గంటల పని దినంకై కదం తొక్కిన కార్మికులపై పెట్టుబడిదారులు వారి గూండాలు పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన వారి రక్తంతో ఎరుపెక్కింది ఎర్రజండా అని ఆయన అన్నారు. 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాస్వామ్య పాలన అంతమైపోయిందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతున్నదని కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 రద్దు చేశారని పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కోడ్ లను నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిందని అలాగే రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను మరియు విద్యుత్ బిల్లులను బలవంతంగా రైతులపై ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తుందని రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని 13 నెలల పాటు చలిని వానను ఎండను లెక్కచేయకుండా రైతులు కొనసాగించిన పోరాటానికి తలొగ్గిన మోడీ మోకాళ్ళపై కూర్చొని క్షమాపణ కోరుతూ రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని కానీ ఆ చట్టాలు రద్దు చేసినప్పటికీ గతంలో ఉన్నటువంటి రైతు అనుకూల చట్టాలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆయన దుయ్యబట్టారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

- చెల్లింపుల్లో అలసత్యం వద్దు
- అకాల వర్షా లు పడుచున్నందున దృష్టి పెట్టండి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి:** కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే ట్యాగింగ్ మిల్లులకు పంపాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. సోమవారం చివ్వేంల మండలం వల్లభాపురం లోని పి.ఏ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు చిడిమట్ల వెంకన్న తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి రైతుతో మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలని అలాగే కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 89,598.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అలాగే చెల్లింపులు దాదాపు రూ. 60 కోట్లకు పైగా చేశామని అన్నారు. జిల్లాలో అకాల వర్షాలు పడుచున్నందున తార్పాలిన్లు అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని అలాగే మండల, ప్రత్యేక అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే లారీల ద్వారా దిగుమతి చేసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే టాబ్ ఎంట్రీ చేయాలని రైతులకు చెల్లింపుల్లో ఆలస్యం చేయొద్దని సూచించారు. అన్ని కేంద్రాల్లో ధాన్యం శుద్ధి యంత్రాలు, తేమశాతం, కాంటాలు, గొనె సంచులు, తార్పాలిన్లు తప్పక ఉండాలని ఆదేశించారు. తదుపరి కోదాడలో తమ్మర బండపాలెం లోని శ్రీ ధనలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్ ను తనిఖీ చేసి పెండింగ్ సి.ఎం.ఆర్. సత్వరమే ఎఫ్.సి.ఐకి అందించాలని మిల్లులో గల స్టాక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ సూర్యనారాయణ, డి.ఎస్.ఓ మోహన్ బాబు, తహశీల్దార్లు కృష్ణయ్య, సాయి గౌడ్, మిల్లు యజమాని ఎన్. నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ తంగడపల్లి 6వ వార్డ్ కి చెందిన నిరుపేద కుటుంబం అయినా పోలోజు బ్రహ్మాచారి వారి కూతురు వివాహానికి హనుమాన్ ఫౌండేషన్ చైర్మన్ కొండూరి ధర్మేందర్ గౌడ్ గారు క్వింటల్ 25 కేజీలు బియ్యం అందజేసినారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఫౌండేషన్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నగేశ్ షేట్కర్ కి దేవిషింగ్ మహారాజ్ ఆశీర్వాదాలు

**నారాయణఖేడ్, విశాల భారతి** జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నగేశ్ షేట్కర్ ఇంటికి ఇరాక్ పల్లి గ్రామ తండాకు చెందిన దేవిసింగ్ మహారాజ్ వచ్చిన సందర్భంగా ఆశీర్వాదాలు పొందడం జరిగింది. వారితో ఖేడ్ నియోజికవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, మాజీ జెడ్పీటీసీ చందర్ నాయక్, మాజీ సర్పంచ్ నారాయణ, శివ కుమార్, సంజీవ్ పటేల్, మాజీ ఎంపీటీసీ మారుతి నాయక్, నారాయణ రెడ్డి, బక్షిరం, నర్సింలు, మాణిక్యం, పుండ్లిక్, తుకారాం రెడ్డి, వైజనాత్ కలరు.



# బోడుభూమి సమస్య తక్షణమే పరిష్కరించాలి

**భద్రాచలం: విశాలభారతి:** సోమవారం నాడు ఐటీడీఏ ఆఫీసుకు చర్ల దుమ్ముగూడెం మండలాల నుండి వచ్చిన ఆదివాసీలు కొన్ని గ్రామాలలో పెండింగ్ పోడు భూముల సమస్యలు ఉన్నాయని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్రఅధ్యక్షులు పాయం సత్యనారాయణ అన్నారు. ఉదాహరణకు చర్ల మండలం కుదునూరు దేవరపల్లి గ్రామాలకు చెంది పోడుభూమి సమస్య గత 15 సంవత్సరాల నుండి జటిలంగా ఉందని గిరిజ నేతరులకు పోడు భూమి అనుభవించే అక్కు ఏజెన్సీలో లేకున్నప్పటికీ ఒక వామపక్ష పార్టీ పెద్దల అండతో ఆదివాసులు వ్యవసాయం సాగు చేసుకుంటున్నా పోడు భూముల్లోకి గిరినేతలను ఉసిగొలుపుతూ గొడవలు సృష్టిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ నారని ఆవేదన చెందారు. బోటి గూడెం గ్రామానికి చెందిన బుటారి రాఘవయ్య అనే ఆదివాసీ నాయకుడుని అతి కిరాతకంగా కొట్టి హత్య చేశారని ఆయన పేర్కొన్నారు. దౌర్జన్యంగా గిరిజనేతరులు ఆ పోడు భూముల విషయంలో ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తుంటే ఆదివాసుల కోసమే ఐటీడీఏ పనిచేస్తుందనే మాట కాగితలకే పరిమితమైందని ఆయన విమర్శించారు. నిరక్షరాస్యత కలిగిన ఆదివాసులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆ పోడు భూముల విషయంలో 14 మంది ఆదివాసీలు 1995లో ఫారెస్ట్ కేసుల విషయంలో జైలు చేసి వచ్చారని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నియమ నిబంధనల మరియు అటవీ హక్కుల చట్టం ప్రకారంగా ఆ ప్రాంతంలో పోడుకొట్టి వ్యవసాయం సాగు చేస్తున్నారని 2010 సంవత్సరంలో ఆ భూముల్లోకి వలస వచ్చిన గిరిజనేతరులు ఒక వామపక్ష పార్టీ అండతో ఆ పోడు భూముల జోలికి వస్తు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు ఇకనైనా ఆ సమస్యను ఐటీడీఏ అధికారులు పార్లమెంట్ పీసా చట్టం ప్రకారంగా గ్రామసభ నిర్వహించి ఆదివాసి పోడు లబ్ధిదారులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాయంసన్యాసి మడకం భూదేవి తెల్లం లక్ష్మి వర్ష సునీత కోర్స రమాదేవి పాయం చిన్నక్క పాయం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**ఆత్మకూరు, విశాల భారతి:** మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి, సిపిఐ (ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు (ఎస్) మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య పాల్గొని మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్ట్, నయా రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్, తరిమేల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వంలో సీపీఐ ఎంఎల్ పార్టీ ని స్థాపించారని అన్నారు. పిడుతుల పక్షాన నిలబడి, దొరలు, పటేల్, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినదని అన్నారు. జీతగాళ్ల సమ్మె, కూలిరేట్ల పెంపు, సారా వ్యతిరేక పోరాటాలు జరిగాయని, భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూములను ప్రజలకు పంచిపెట్టిందని, పోడును గొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు. ఈ క్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని అన్నారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కంచర్ల నర్సక్క, పివైఎల్ మండల నాయకులు పోతురాజు ప్రతాప్, వరికుప్పల మల్లయ్య, నరసయ్య, కొరివి అంజయ్య, బాదే రాములు, కర్రే ఎల్లయ్య, రామయ్య, ఉప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్

- ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య

**నూతనకల్, విశాలభారతి:** మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి, సిపిఐ (ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలో గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం నందు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంల అరుణపతాకన్ని ఎగురవేసి కామ్రేడ్ లెనిన్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య మాట్లాడుతూ సిపిఐ, సిపిఎంలు అనుసరించిన పార్లమెంటరీ విధానాల వెలుగులో కేరళ, పశ్చిమ బెంగాల్ మార్గమే మా మార్గమంటూ నిర్దేశించడంతో, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని విరమింప చేయడం, దీనితో మితవాద దోరణలను వ్యతిరేకిస్తూ అంతర్గత సైద్ధాంతిక పోరాటాన్ని కొనసాగిస్తూ విప్లవకారులు 1969 లో వారితో విడిపోయి సిపిఐ ఎంఎల్ గా ఏర్పడ్డారని అన్నారు. దాని వెలుగులోనే గోదావరి లోయ రైతంగ పోరాటాలు నిర్వహించి పేదలకు లక్షలాది ఎకరాల భూములు పంపిణీ చేయడంతో ప్రభుత్వాలు అనేక సంస్కరణ తీసుకువచ్చారని అన్నారు. ప్రపంచంలో రష్యాలో లెనిన్ నాయకత్వాన మొట్టమొదటిసారిగా సోషలిజం విజయవంతం అయిందని అనేక దేశాల కమ్యూనిస్టు పార్టీలకు ఆ దేశం భరోసానిచ్చిందని అన్నారు. రష్యాలో లెనిన్ ఎత్తుగడలు ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు దగ్గుల మల్లయ్య, మందడి భూపాల్ రెడ్డి, నూకల అంజయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి ముప్పాని సుదర్శన్ రెడ్డి, ఏర్పుల గంగయ్య, పిడిఎస్ యు, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పి వై ఎల్ నాయకులు మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్

**తొర్రూరు, విశాలభారతి:** ఈనెల 24 న హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పిలుపునిచ్చారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీలలో 5గ్యారంటీలను అమలు చేసిందన్నారు. కేంద్రంలో 10ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్పితే తెలంగాణ రాష్ట్రానికి, వరంగల్ జిల్లాకు చేసింది శూన్యం అని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల పని చేయాలన్నారు. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటరమణ గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కందాడి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి బిక్షం గౌడ్, నల్లమాస సమ్మయ్య గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఎస్టీ, బీసీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జాటోత్ రవి నాయక్, దీకొండ మధు గౌడ్, బచ్చలి లక్ష్మణ్, కాంగ్రెస్ మండల నాయకులు వెంకట్ రెడ్డి, దేవరకొండ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రం అమ్మఒడిలాంటిది

**మరిపెడ, విశాలభారతి:** మండల ఎలమంచి తండా గ్రామపంచాయతీలో ఈసీసీఈ కార్యక్రమంలో భాగంగా ఎలమంచి తండా అంగన్వాడి సెంటర్లో టీచర్లు భద్రమ్మ, సరిత, ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే(ఈసీసీఈ) ను నిర్వహించడం జరిగింది. టీచర్లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం చిన్నపిల్లలకు అమ్మ ఒడిలాంటిదని, పిల్లలు పాఠశాలలకు వెళ్లేందుకు అంగన్వాడి కేంద్రమే పునాది అని, మూడు సంవత్సరాల పైబడిన పిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో ఉండాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ బాలింతలకు, చిన్నారులకు పాలు, గుడ్లు, పోషకాహారం, బాలామృతం వంటి లాంటివి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడి ఎలమంచి తండా 1,2 టీచర్లు బానోతు భద్రమ్మ, బానోతు సరిత, అంగన్వాడి హెల్పర్లు బానోతు శారద, బానోతు నాగమణి పాల్గొన్నారు.




# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- కంటైనర్ కిందకు దూసుకుపోయిన కారు
- ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు

**కోదాడ, విశాలభారతి:** ఆగివున్న కంటైనర్ కిందకు కారు దూసుకుపోవడంతో కార్ లో ఉన్న భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం ముకుందపురం వద్ద చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో ముకుందపురం వద్దకు రాగానే కారు వేగం పెరిగి ముందు ఉన్న కంటైనర్ కిందికి దూసుకుపోయింది. కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతులు సామినేని నవీన్ రాజా(29), సామినేని భార్గవి(24) గుర్తించారు. నవీన్ రాజా విజయవాడ శ్రీ చైతన్య కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్నాడు. హైదరాబాద్ నుండి విజయవాడకు కాలేజీకి అటెండ్ కావడానికి వస్తుండగా ప్రమాదం జరిగింది. కంటైనర్ కిందకు పోవడంతో స్థానికులు, పోలీసులు రెండు గంటలు శ్రమించి మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం శవ పరీక్ష నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతివేగం, నిద్ర మత్తు ప్రమాదానికి ఒక కారణమైతే భారీ కంటైనర్ లారీ హైవేపై నిలపడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.




# ఘనంగా కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని నాగార్జున నిట్స్ ఒలంపియాడ్ పాఠశాలలో కిండర్ స్టూడెంట్స్ కి గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్స్, గోల్డ్ మెడల్స్ వారి తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులలో చదువు యొక్క గొప్పదనాన్ని తెలియజేస్తూ, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లయితే వారి ప్రగతికి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసినట్లు అవుతుందని వారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, బెల్లంకొండ రమేష్, దగ్గుల యశ్వంత్, బధావత్ వీరన్న, మొహమ్మద్ మతిన్, గోరంట్ల రాజేశ్వరి, గొడిశాల రాజేశ్వరి, మౌనిక, నవ్య, సునీత, యాస్మిన్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విముక్తికి మార్గం విప్లవోద్యమాలే

**కోదాడ, విశాలభారతి:** స్థానిక లాల్ బంగ్లాలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినం, లెనిన్ జయంతి సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ రివిజనిజానికి, నయా రివిజనిజానికి వ్యతిరేకంగా నక్సల్బరీ వెలుగులో విప్లవకారుల నాయకత్వంలో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ జయంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) పార్టీ ఆవిర్భావం జరిగిందని అన్నారు. నేటికీ 55 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అనేక త్యాగాలతో రాజ్యానిర్బంధాలను ఎదుర్కొంటూ ఒడిదుడుకులను తట్టుకొని విప్లవోద్యమాలు ముందుకు సాగుతున్నాయని అన్నారు. దేశంలో పార్లమెంటు ఎన్నికల వేడి రాజుకుందని ప్రస్తుతం పాలిస్తున్న మోడీ విధానాలు దేశంలో ప్రమాదకరంగా పరిణమించాయని ప్రజాస్వామిక విధానాలపై ప్రశ్నించే శక్తులపై అంచివేత కొనసాగుతున్నదని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, విజయ్, మైసయ్య, వీరబాబు, సైదులు, సురేష్ నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ విశాలభారతి:** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ ఫేస్ 2 కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# ప్రతిఘటన పోరాటాన్ని ఎత్తి పడదాం

- 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రజెండా ఆవిష్కరణ



**డోర్నకల్, విశాలభారతి:** మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి మరియు, సిపిఐ (ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డోర్నకల్ మండలం బంజర గ్రామంలో కొరివి సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ యాస వెంకట నారాయణ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఎర్రజెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్ట్, నయా రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్,తరిమేల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వం లో సీపీఐ ఎంఎల్ పార్టీ ని స్థాపించారని అన్నారు. పిడుతుల పక్షాన నిలబడి, దొరలు,పటేల్, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినదని అన్నారు. జీతగాళ్ల సమ్మె,కూలిరేట్ల పెంపు,సారా వ్యతిరేక పోరాటాలు జరిగాయని, భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూముల ను ప్రజలకు పంచిపెట్టిందని, పోడు భూములను కొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు,ఈ క్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజలకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశాలరని తెలిపారు, దేశంలో పీడిత ప్రజల విముక్తి సీపీఐ ఎంఎల్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్సి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి సహాయ కార్యదర్శి కామ్రేడ్ సామ పాపయ్య సబ్ డివిజన్ నాయకులు నున్న ఉపేందర్ గుండు నాగన్న రాందేని లక్ష్మణరావు నాయిని ఈరన్న గుండు శ్రీను మోహన్ రావు.తదితరులు పాల్గొన్నారు.

# భారత విముక్తికై విప్లవ పోరాటాలే మార్గం

- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్



**సూర్యాపేట, విశాలభారతి:** భారత విముక్తికై విప్లవ పోరాటాలే మార్గం అని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. సోమవారం మార్క్సిస్టు మహా ఉపాధ్యాయుడు, కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, సిపిఐ(ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ విముక్తికై, పీడిత ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకై, వర్గ రహిత సమాజ నిర్మాణమైన ధ్యేయంగా 1969 లో సిపిఐ(ఎంఎల్) ఆవిర్భవించిందన్నారు. ఆదివాసీలు, గిరిజనులు గిరిజన యొక్క పేదరులు, గిరిజనేతర పేదలు, అట్టడుగు వర్గాలను అణచివేసి దేశ సంపదను లూటీ చేయడానికి వ్యతిరేకంగా అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారన్నారు. దేశంలో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా నాటి నుండి నేటి వరకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో అనేక పోరాటాలను కొనసాగించిందన్నారు. కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం భూమి, బుక్తి, విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పోరాడి అనేకమంది తమ విలువైన ప్రాణాలను అర్పించారన్నారు. ప్రస్తుతం దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద పాసిస్టు బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ మతం ముసుగులో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, గంట నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా ఆకుల హరికృష్ణ

**మరిపెడ, విశాలభారతి:** అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ గా మరిపెడ మండల నీలుకుర్తి గ్రామానికి చెందిన ఆకుల హరికృష్ణను బిజెపి ఓబీసీ మొర్చ జిల్లా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆకుల హరికృష్ణ మాట్లాడుతూ నా నియమకాన్ని సహకరించిన జిల్లా అధ్యక్షులు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతం కోసం ఓబీసీ మూర్చ కన్వీనర్ గా ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మహబూబాద్ పార్లమెంట్ స్థానంలో బిజెపి జెండాను ఎగురుతుందని దీమా వ్యక్తం చేశారు.



# విజయవంతంగా ముగిసిన కంటి వైద్య శిబిరాలు

**మణుగూరు, విశాల భారతి** : కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాలలో 15 ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో చదువుచున్న 2599 విద్యార్థిని, విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 90 మందికి కళ్ళజోళ్ళు అవసరమని నిర్ధారించారు. 12 మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయడం జరిగినది. ఈ వైద్య శిబిరాలలో ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది. కళ్ళజోళ్ళు వేసవి సెలవులు ముగిసిన తర్వాత, పాఠశాలలు ప్రారంభమైన వెంటనే అందిస్తామని రాష్ట్ర అధికారులు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరాలలో డాక్టర్ గోపిలాల్ , ఆర్ బీ ఎస్ కె.మెడికల్ ఆఫీసర్, జి. సంజీవరావు ఆప్తాలమిక్ ఆఫీసర్, పార్మసిస్ట్ సరస్వతి, ఏ ఎన్ ఎం పుష్ప, డ్రైవర్ వెంకటేశ్వర్లు, హాస్టల్స్ ప్రిన్సిపాల్స్, వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిఘటన పోరాటాన్ని ఎత్తి పడదాం

- 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రజెండా ఆవిష్కరణ

**డోర్నకల్ ,విశాలభారతి:** మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి మరియు, సిపిఐ (ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డోర్నకల్ మండలం బంజర గ్రామంలో కొరివి సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ యాస వెంకటనారాయణ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఎర్రజెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్ట్,నయా రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్,తరిమేల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వం లో సీపీఐ ఎంఎల్ పార్టీ ని స్థాపించారని అన్నారు. పిడుతుల పక్షాన నిలబడి, దొరలు, పటేల్, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినదని అన్నారు. జీతగాళ్ల సమ్మె,కూలిరేట్ల పెంపు, సారా వ్యతిరేక పోరాటాలు జరిగాయని, భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూముల ను ప్రజలకు పంచిపెట్టిందని, పోడు భూములను కొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు,ఈ క్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజలకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశాలరని తెలిపారు, దేశంలో పీడిత ప్రజల విముక్తి సీపీఐ ఎంఎల్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్సి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి సహాయ కార్యదర్శి కామ్రేడ్ సామ పాపయ్య సబ్ డివిజన్ నాయకులు నున్న ఉపేందర్ గుండు నాగన్న రాందేని లక్ష్మణరావు నాయిని ఈరన్న గుండు శ్రీను మోహన్ రావు.తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

**మరిపెడ, విశాలభారతి:** మాకుల తండా కు చెందిన యువ రైతు శ్రమించి తీరా పంట చేతికొస్తుందనుకునే, సమయంలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోవడం, సాగునీరు అందకపోవడంతో పంట చేతికందక పెట్టుబడి కూడా రాకపోవడంతో అప్పుల భారం రైతులను వెంటాడడంతో మహబూబాబాద్ జిల్లా మరిపేడ బంగ్లా మండలం మాకులతండ చెందిన యువ రైతు ఇస్లావత్ శ్రీను తండ్రి దేవుల యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో ఇదే యాసంగి సీజన్లో ఓవైపు ఎస్సారెస్పీ ద్వారా, మరోవైపు కాళేశ్వరం ద్వారా సాగునీరు అందేది. దాంతో పంట చివరి వరకు పుష్కలమైన నీటితో మంచి దిగుబడి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో పంటలు ఎండిపోయి రైతుల ప్రాణాల మీదికి తెస్తుంది. ఇలాంటి ఎంతోమంది రైతులు పంట దిగుబడి సరిగా లేక పంట పొలాలు ఎండిపోవడంతో అప్పుల భారం పెరిగి చివరికి ఏం చేయాలో తెలియక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం పంట నష్టం పోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



# అకాల వర్షా నికి తడిసిన ధాన్యం

- రైతులను ఆదుకోవాలని సిపిఎం డిమాండ్

**చిట్యాల, విశాలభారతి:** అకాల వర్షం కారణంగా తడిసిన వరి ధాన్యం ను కొనుగోలు చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం చిట్యాల రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వద్లు తడిసిన పరిస్థితిలను సోమవారం నాడు ఆయన సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు వల్ల, నీరు లేక పంటలు నష్టపోయిన రైతులకు, అకాల వర్షం మూలిగే నక్క పై తాటి కాయ పడినట్లుగా అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన వరి ధాన్యం ను ఎలాంటి షరతులు లేకుండా సంబందిత అధికార, ప్రజాప్రతినిధులు కొనుగోలు చేయాలని, లేని పక్షంలో రైతులందరినీ రాజకీయాలకు ఉసమీకరించి ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నెల్లికంటి నర్సింహా, వెలిమినేడు గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, రైతు సంఘం నాయకులు సుర్కంటి బుచ్చిరెడ్డి, దేశబోయిన నర్సింహా,నల్ల బుచ్చిరెడ్డి, యంపల్ళ లచ్చిరెడ్డి,సుర్కంటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ ట్రైనర్ అవార్డు అందుకున్న రవికుమార్

**మిర్యాలగూడ, విశాలభారతి:** ఇంటికో స్పీకర్ ఊరికి ఒక ట్రైనర్ అన్న నినాదంతో ప్రతి ఒక్కరిని చైతన్య పరుస్తూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ ఏర్పడిందని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ బెస్ట్ ట్రైనర్ అవార్డును కాపు వారి గూడెం కు చెందిన పానుగొతు రవికుమార్ కి ఆదివారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ డి.వి.కె తేజో కార్తీక్ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న తపన ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ లో బాధ్యతలు తీసుకొని సమాజానికి సేవ చేయడమే లక్ష్యమని,2024 సంవత్సరం లో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టారు.ఇంకా ఎంతో మంది ట్రైనర్లుగా తయారై సమాజంలో మార్పులు తీసుకురావాలని కోరారు .ఈ అవార్డు నాకు దక్కినందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సుదర్శన్ శ్యామ్ రాథోడ్, చెన్నయ్య సరిత బెస్ట్ అవార్డు అందుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.



# లింగయ్య గౌడ్‌కు నివాళులర్పించిన జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, సూర్యాపేట టీవీ రిపోర్టర్ ఐతబోయిన రాంబాబు తండ్రి అయితబోయిన లింగయ్య గౌడ్ (80) కు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం లో లింగయ్య మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ నెమ్మాది బిక్షం, పిఎసిఎస్ నాతల జానకి రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి బిక్షం, దనియాకుల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# ఇథనాల్ కంపెనీ అనుమతుల్ని వెంటనే రద్దు చేయాలి

- అఖిలపక్ష రైతు సంఘం సూర్యాపేట జిల్లా సమితి డిమాండ్

**సూర్యాపేట, విశాలభారతి:** మోతే మండలం రావిపహాడ్ గ్రామం వద్ద నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీ అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని వాణిజ్య భవన్ సెంటర్లో ధరిత్రి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని అఖిలపక్ష రైతు సంఘాలు దాదాపు గంట సేపు మండు ఎండలను సైతం లెక్కచేయకుండా ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అఖిలపక్ష రైతు సంఘ నాయకులు కంబాల శ్రీనివాస్, మండారి డేవిడ్ కుమార్, కొప్పోజు సూర్య నారాయణ, పి. నాగరాజు, కోట గోపి మాట్లాడుతూ తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇథ నాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇథనాల్ కంపెనీ ప్రొడక్ట్స్ తయారయ్యే నాటికి, ఆ ప్రాంతంలో ప్రజలు అనారోగ్యానికి పాలవుతారని భూమి,గాలి, పర్యావరణాన్ని నాశనం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేట మండలం చిత్తనూరు వద్ద నిర్మించిన ఇథ నాల్ కంపెనీ వలన కంపెనీలో నుంచి విషవాయువు వెదజల్లటం వలన ఆ ప్రాంతంలోని ప్రజలు అనారోగ్య పాలయ్యారని, భూమి సారవంతం మొత్తం తగ్గిపోయి ఎలాంటి పంటలు పడటం లేదని ఆ ప్రాంతవాసులు ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లు అనుమతి ఇవ్వటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం వారు చేశారు. కనీసం పర్యావరణ శాస్త్రవేత్తలు, భూగర్భజల నిపుణులు, ప్రజలను, రైతులను ఆలోచించకుండా అనుమతి పట్ల వారు క్లియరెన్స్ ఇవ్వటం తగదన్నారు.ఇలాంటి కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో 28 గ్రామాలలో నిర్మాణమైతున్నాయని, వాటన్నిటి అనుమతులు రద్దు చేయాలని, రద్దు చేయని పక్షంలో ప్రజలను, రైతులను, కార్మికులను, కర్షకులు, విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రావిపాడు వద్ద నిర్మిస్తున్న ఇథ నాల్ కంపెనీకి దొంగ చాటు ప్రజా అభిప్రాయ సేకరణ చేసి నిర్మిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్,మధు,, గంటనాగయ్య, గునుగుంట్ల సైదులు, బొడ్డు శంకర్, కాంచన పెల్లి సైదులు, కిరణ్ బొల్లేపల్లి వెంకన్న, జై నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# మూడు నెలలుగా అందని వేతనాలు

- రోడ్డున పడ్డ ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్
- పట్టించుకోని బారాజల కర్మాగార యాజమాన్యం

**అశ్వాపురం, విశాలభారతి :** వస్తువులను మరియు ఆస్తులను, దాడులు ఆటంకాలు మరియు దోపిడీల నుంచి ఇతర నేర కార్యకలాపాలనుండి రక్షించడానికి సెక్యూరిటీ గార్డులను వారి అర్హతలను బట్టి కొన్ని ప్రైవేట్ సంస్థలు నియమించుకుంటాయి. ఒక్కోసారి వారి ప్రాణాలను లెక్కచేయకుండా కూడా సెక్యూరిటీ గార్డులు వారి వృత్తిని చేస్తుంటారు. కానీ ఇప్పుడు వారి బ్రతుకులు రోడ్డున పడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని బారాజల కర్మాగారం లో ప్రవేట్ సెక్యూరిటీలుగా పనిచేస్తున్న ప్రవేట్ గాడ్స్ కి గత మూడు నెలలుగా వేతనాలు లేక రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. చాలీసాలని జీతాలతో జీవితాలను గడుపుతున్న సెక్యూరిటీ గార్డులకు వేతనాలు రాకపోవడంతో వాళ్ల కుటుంబాలు దుర్భర స్థితిలో పడ్డాయి. ఇప్పుడున్న నిత్యవసర ధరలకు వారికి వచ్చే జీతాలకు సంబంధం లేకుండా పోయింది. అయినా కూడా ధైర్యంగా ఉంటూ వాళ్ల జీవితాలను, వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. అద్దె ఇల్లు నివాసం ఉంటూ జీతాలు అందక అద్దెలు కట్టకపోవడంతో ఇల్లు ఖాళీ చేయాలని యజమానులు బెదిరిస్తున్నారు. మరోవైపు వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ కుటుంబాలను పోషించుకుంటున్నారని వారు కంటతడి పెట్టి తమ బాధలను వెళ్ళబుచ్చుకుంటున్నారు.జీతాలు రాకపోవడంతో పిల్లలకు ఫీజులు ,కిరాణా , ఇ ఎం ఐ.లు కట్టలేక ఎన్నో బాధలు పడుతున్నారు ,పగలనకా రాత్రినకా, ఎండనకా, వాననకా ఉద్యోగం చేసిన జీతాలు రాకపోయేసరికి వాళ్ల కుటుంబాల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారాయి .జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని అడిగితే ఉద్యోగాలు తీసేస్తారని భయంతో అడగడం లేదని సెక్యూరిటీ గార్డులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వారికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



# అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు వేణారెడ్డి

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ, నిబద్ధత సేవలందిస్తున్న నాయకుడు కొప్పుల వేణారెడ్డి అని మాజీమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల వేణారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెడ్ హౌస్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేణారెడ్డి తో గత 50 సంవత్సరాలుగా అనుబంధం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డితో సహా అనేకమంది ముఖ్యమంత్రులు, మంత్రులు వేణారెడ్డిని పేరు పెట్టి పిలుస్తారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కాకుండా అన్ని రాజకీయ పార్టీలతో సత్సంబంధాలు కలిగిన నాయకుడు వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి రెండు నియోజకవర్గాల్లో ప్రతి గ్రామంలో 50 మందిని పేరు పెట్టి పిలువగల మేదా సంపన్నుడు వేణారెడ్డి అని కొనియాడారు. పదేళ్లు పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పల కాపాడుకున్న ఘనత వేణారెడ్డిదే అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, నాయకులు అంజద్ అలీ, చకులం రాజేశ్వర్ రావు, ధరావత్ వీరన్న నాయక్, పోలగాని బాలు గౌడ్, రుద్రంగి రవి, మాద నవీన్, రావుల రాంబాబు, వీర్ల వాసు, పోలేపోయిన నరసయ్య యాదవ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.




# ప్రైమరీ స్కూల్ కు నిధులు మంజూరు

- **వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి**

**ఆర్మూర్, విశాల భారతి.** ప్రైమరీ స్కూల్ లకు వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. నందిపేట్ మండలంలోని మాయపూర్ గ్రామంలో గల ప్రైమరీ స్కూల్ కు డ్రింకింగ్ వాటర్ 85వేలు, అదనపు మరమ్మత్తుల కోసం 45వేలు, టాయిలెట్ నిర్మాణం కొరకు 1.20 వేలు మంజూరయ్యాయి. ఈ పనులను వెంటనే ప్రారంభించి 20242025 విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలని ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన నిధులను సక్రమంగా ఉపయోగించుకోవాలి, లేనియెడల గ్రామ కమిటీ మహిళా సంఘం అధ్యక్షురాలు అమ్మ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తారు. కావున వారి దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాలి అవినీతికి తావు లేకుండా నాణ్యతగా పనులు చేపట్టాలి అని నందిపేట ఎం ఈ ఓ శ్రీనివాస్ అన్నారు.




# బలమైన ప్రజాతంత్ర పోరాటాలను చేపట్టాలి

**సిరికొండ, విశాల భారతి:** సిరికొండ మండలములో సోమవారం మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐ(ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ లెనిన్ జయంతి సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో గల ఎర్రజెండా గద్దె వద్ద ఎర్రజెండాను సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ ఎగరవేసి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు సభ్యులు పి. రామకృష్ణ మాట్లాడుతు.. మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం అని బలమైన ప్రజాతంత్ర పోరాటాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడాలని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ జన్మదినం సీపీఐ(ఎం. ఎల్ )పార్టీ పుట్టినరోజుగా నిర్వహించుకుంటున్నామని, ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం. ఎల్ ) మాస్ లైన్ మండల నాయకులు ఈ. రమేష్, ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, యం. లింబాద్రి, బి. కిషోర్, ఎం. నారగౌడ్, మండల నాయకులు బి. సర్పంచ్ సాయిలు, జె. బాల్ రెడ్డి, జె. ఎర్రన్న, ఎం. పందరి, ఎం. అనీష్ తదితరులు పాల్గొన్నారు.

# షేట్కార్ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- **ఎమ్మెల్యే**



**నారాయణఖేడ్, విశాల భారతి** ఈ నెల 24 వ తేదీన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్ నామినేషన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కోరడం జరిగింది.



# పంచాయతీ కార్యదర్శుల వారాంతపు సమావేశం

**ధర్పల్లి, విశాల భారతి,** ధర్పల్లి మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శుల వారాంతపు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనీ ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ.. ఈజీఎస్ వర్క్‌సైట్‌లలో కార్మికుల సమీకరించాలని, అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలకు తగినంత మంచినీరు అందించాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఎంపీడబ్ల్యూఎస్ కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో గల వాణిజ్య లైసెన్స్ పన్ను నూరు శాతం (100%) వసూలు చేయాలని, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు చెయ్యాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణతో పాటు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి విగ్రహ శిఖరం ప్రతిష్టాపన

**ముఖ్య అతిథిగా సురేష్ షట్కార్**

**నారాయణఖేడ్, విశాల భారతి** లింగం పెట్ మండలం అయ్యపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ శిఖరం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు సురేష్ షెట్కర్ ను సన్మానించారు. వారితో రాజు, గ్రామ పెద్దలు ఉన్నారు.

# ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ

- **వరికి 500 రూపాయల బోనస్**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం**



**ఆర్మూర్, విశాల భారతి** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోనే మూడు గ్యారెంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు. బాసరలో ఉన్న సరస్వతి అమ్మ మీద ప్రమాణం చేసి చెప్తున్న ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తా అని స్పష్టం చేశారు. వరికి అదనంగా 500 రూపాయల బోనస్ కూడా ఇస్తామని గుర్తు చేశారు.

**బోధనలో చక్కెర కర్మాగారం తెరిపిస్తా:**

కాంగ్రెస్ పార్టీ ఎన్డీఏ కూటమిలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బోధనలో చక్కెర కర్మాగారానికి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఉప సంఘం ఏర్పాటు చేసి మూసివేసిన కర్మగారాన్ని తెరిపించి ఇక్కడ ఉన్న రైతాంగానికి మేలు చేస్తామని అన్నారు. చక్కెర కర్మాగారని సెప్టెంబర్ 15 లోగా నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

**పసుపు బోర్డు ఏమైంది, ఎక్కడుంది?**

నిజాంబాద్ జిల్లాకు పసుపు బోర్డు తీసుకువస్తావని ధర్మపురి అరవింద్ బాండ్ పేపర్ రాసి ఐదు రోజులలో బోర్డు ఏర్పాటు చేపిస్తావని రైతులు నమ్మించారు. నిజాంబాద్ గడ్డ రైతులను మోసం చేశారు. నిజామాబాద్ రైతులు చాలా తెలివైన వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పసుపు బోర్ ప్రకటన తర్వాత ఎక్కడ ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు తెలవదని అన్నారు. హర్యానా పంజాబ్ రైతులు నల్ల చట్టాల కు వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం పైన ఉద్యమం చేశారు ఈ ఉద్యమంలో చాలామంది రైతులు చనిపోయారు అయినప్పటికీ హర్యానా పంజాబ్ రైతులు పోరాటం చేసి ఎన్డీఏ ప్రభుత్వం పై విజయం సాధించారని గుర్తు చేశారు.

**నిజామాబాద్ గడ్డ రైతుల అడ్డ**

నిజామాబాద్ ఆర్మూర్ రైతులు పసుపు, ఎర్రజొన్న ,మొక్క జొన్న,నువ్వులు,వంటి కమర్షియల్ పంటలను అధికంగా పండించడం జరుగుతుంది. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి వ్యవసాయ మంత్రిగా పనిచేస్తారని అన్నారు.

**రాముడు మాకు దేవుడే**

దేవుడు గుడిలో ఉండాలి భక్తి హృదయంలో ఉండాలి. మేమంతా రాముడిని, మైసమ్మ పోచమ్మ ఎల్లమ్మ లను పూజిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింల ఆస్తులను హిందువులకు పంచుతారని బిజెపి విమర్శలు చేసిన సంగతి కరెక్ట్ కాదని అన్నారు. రానున్న ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించి ఇక్కడ రైతులు ముస్లింలు దళితులు నాయకుల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు ఆర్ భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సత్య శోదక్ లో ఎక్సెలెన్స్ అవార్డ్ల ప్రదానం

**సిరికొండ, విశాల భారతి:** సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోదక్ పాఠశాలలో సోమవారం ఎక్సెలెన్స్ అవార్డ్ 20232024 లని విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పిల్లలకు చదువు ఏ తరగతిలోనైనా వస్తుంది కానీ పిల్లలకు ముఖ్యంగా కావాల్సింది క్రమశిక్షణ, గురువులను తల్లిదండ్రులని పూజించుట ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య, క్లాస్ టీచర్ వాసవి, సతీష్, ఎక్సెలెన్స్ అవార్డ్ పొందిన విద్యార్థిని ప్రమోద రెడ్డి తదితరులు వున్నారు.

# బిజెపి హయంలోనే అభివృద్ధి జరిగింది



**సైదాపూర్, విశాల భారతి:** బీజేపీ హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధిని ప్రజలంతా గమనిస్తున్నారని వెన్కేపెల్లి ఎంపిటిసి జంపాల సంతోష్ అన్నారు. దేశ సమగ్రత, భద్రత కోసం మోదీని మళ్లీ గెలిపించాల్సిన అవసర ఉందని తెలిపారు. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని స్థానికులను కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఆవశ్యకత వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ అగ్ర నేతలను తీసుకొచ్చి, ఆరు గ్యారెంటీలని అబద్ధాలు చెప్పించి ,ఏ ఒక్క దాన్ని నిజం చేయకుండా అన్నీ అబద్ధాలతో కాలం గడుపుతున్నారని అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను పూర్తి చేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇంతవరకు ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయకుండా, అప్పులు ఉన్నాయని దాట వేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు బిజెపికి ఓటు వేసి బండి సంజయ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఎల్ ఓసి అందజేత



**ఆర్మూర్, విశాల భారతి** డొంకేశ్వర్ మండలంలోని నికాల్పూర్ గ్రామానికి చెందిన మహేన్యాసుకు హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో వైద్యుల ఖర్చుల నిమిత్తం సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మూడు లక్షల 70 వేల రూపాయ ఎల్ ఓ సి అందజేశారు. ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




# ఘనంగా శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

- **భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదానం ఏర్పాటు**
- **వైభవంగా పోచమ్మ బోనాలు**

**చిగురుమామిడి, విశాల భారతి:** ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టను సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జక్కుల బాబు ఆధ్వర్యంలో ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు,హోమ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యమైన గ్రామస్తులకు భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన పలువురిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈనెల 23న పెద్దమ్మతల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జక్కుల బాబు, తాజామాజీసర్పంచ్ లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**ఆర్మూర్, విశాల భారతి** ఆలూరు మండలం కల్లెడ గ్రామానికి చెందిన రాధా మోహన్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం బాధిత కుటుంబాన్ని ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట ప్రలయ్ తేజ,సాయి, మాధు తదితరులు ఉన్నారు.




# ఈనెల 24న రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ట

**కోహెడ, విశాల భారతి:** మండలంలోని వరుకొలు గ్రామంలో ఈనెల 24న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్టకు అన్ని ఏర్పాటు చేసినట్లు గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని సంపత్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆలయంలో హోమ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించిన అనంతరం గౌడ సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 24న ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, 25న ఐదు గ్రామాల జోగేత్తుట, 26న జోగు తిరుగుట, 28న పుట్టకు దాని పోసుట, సాయంత్రం పోచమ్మ తల్లికి బోనాలు, 29న ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పెద్ద పట్నం,30న ఎల్లమ్మతల్లికి బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై విజయవంతం చేయాలని గౌడ సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని సంపత్, తాటిపాముల శ్రీను, మడ్డి శ్రీను, బత్తిని తిరుపతి, మామిడి శ్రీను, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# పంటలకు మద్దతు ధరతో బోనస్ వెంటనే చెల్లించాలి

- **అకాల వర్షా లతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**

**మహబూబాబాద్, విశాలభారతి:** రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర చెల్లించాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈరోజు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 7వేలకు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేయవలసిన ప్రభుత్వాలు ఇప్పటివరకు ఆ వైపుగా చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమని ఇప్పటికైనా ప్రభుత్వాలు వెంటనే కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీటి సౌకర్యం నీడ భోజన సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నిన్న కురిసిన వడగండ్ల వర్షాలకు మామిడి తోటలు మామిడికాయలు రాలే రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి అలాగే వరి ధాన్యం మొక్కజొన్న తడిసి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని తక్షణమే ఆ పంటలకు నష్టపరియాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్స్ రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభించాలి, అకాల వర్షాల వలన నష్టపోయిన రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించాలి, రైతులకు రెండు లక్షల రుణమాఫీ లను వెంటనే అమలు చేయాలి, పంటల నష్టంతో చనిపోయిన రైతాంగానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి, ఉపాధి హామీ పనులను వందరోజుల పని కల్పించాలి 750 చెల్లించాలి అలాగే కూలీలకు మంచిర్యాల సౌకర్యాలు టెంటు వైద్య కిట్టు ను అందుబాటులో ఉంచాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఊడుగుల లింగన్న ఎస్కే బాబు చింత వెంకన్న తోకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ రిలీజ్

కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్‌కి కూడా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను నేచురల్ స్టార్ నాని లాంచ్ చేశారు. హీరో అన్ మేరిడ్ అని తెలియజేసేలా హిలేరియస్ ఎపిసోడ్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. హీరోకి క్యాస్ట్ ఫీలింగ్ లేకపోయినా 49 సార్లు వివిధ అమ్మాయిలచే రిజెక్ట్ అవుతాడు. మ్యారేజ్ బ్యూరోలు కూడా తనకి తగిన జోడి వెతకడంలో విఫలమౌతాయి. అతను ఫరియా అబ్దుల్లాతో ప్రేమలో పడతాడు. అయితే, రిలేషన్ ని నెక్స్ట్ లెవల్ తీసుకెళ్లడానికి వారికి సమస్య ఉంది. ఈ తరం యువతకు పెళ్లి పెద్ద సమస్య కావడంతో మల్లి అంకెం ఈ అంశాన్ని ఎంచుకుని వినోదాత్మకంగా చెప్పారు. కామెడీ సీక్వెన్స్‌లలో అల్లరి నరేష్ ఎప్పటిలాగే అదరగొట్టారు. అతని కామిక్ టైమింగ్ ఆకట్టుకున్నారు. ఫరియా అబ్దుల్లాకు కీలక పాత్ర లభించింది. ఆమె పాత్రలో చక్కగా అలరించారు. వెన్నెల కిషోర్, వైవా హర్షల ప్రజెంస్ తగిన వినోదాన్ని అందిస్తుంది. సూర్య కెమెరా పనితనం ఆకట్టుకుంటుంది, గోపీ సుందర్ తన స్కోర్‌తో ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌కు సరైన మూడ్‌ని సెట్ చేశాడు. ఈ చిత్రానికి అబ్బూరి రవి డైలాగ్స్ అందిస్తున్నారు. చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్. టాలీవుడ్ బిగ్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి ఈ చిత్రం ఏపీ, తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. మే 3న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది



# మహేశ్‌బాబుతో SRH ప్లేయర్స్.. ట్రెండింగ్‌లో స్టిల్స్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్‌బాబు (Mahesh Babu) ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి డైరెక్షన్‌లో చేస్తున్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 (SSMB 29) పనుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. త్వరలోనే ఈ మూవీ ప్రొడక్షన్ పనులు షురూ కాబోతున్నాయి. కాగా మహేశ్‌బాబుకు సెలబ్రిటీ ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఎక్కువేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సెలబ్రిటీల్లో చాలా మంది క్రికెటర్లు కూడా ఉంటారు. మహేశ్ బాబు టైం దొరికితే ఎక్కువగా యాడ్ షూట్‌ల కోసం టైం కేటాయిస్తుంటాడు. నయా యాడ్ షూట్‌లో పాల్గొన్న సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్లు మహేశ్ బాబును కలిశారు. ప్రస్తుతం సన్ రైజర్స్ తరపున (ఐపీఎల్ 2024) ఆడుతున్న ఆస్ట్రేలియన్ క్రికెటర్ పాట్ కమిన్స్ సూపర్ స్టార్‌తో కలిసి దిగిన ఫొటోను షేర్ చేసుకున్నాడు. అంతేకాదు మిగితా ఆటగాళ్లు మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, నితీశ్ కుమార్ రెడ్డి మహేశ్ బాబుతో సరదాగా చిట్ చాట్ చేశారు. అనంతరం మహేశ్ బాబుతో విడివిడిగా.. గ్రూప్ ఫొటో దిగారు. ఈ ఫొటోలు ప్రస్తుతం మూవీ అండ్ స్పోర్ట్స్ లవర్స్‌ను ఫిదా చేస్తున్నాయి. లాంగ్ హెయిర్‌తో సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తున్న మహేశ్‌ను చూసి తెగ మురిసిపోతున్నారు అభిమానులు.







# 'ఇంద్రాణి' నుంచి పాట విడుదల

యానీయా, అంకిత, అజయ్ ప్రధాన పాత్రలలో స్టీఫెన్ పల్లం స్వీయ దర్శక నిర్మాణంలో రూపొందుతున్న చిత్రం ఇంద్రాణి - ఎపిక్ 1: ధరమ్ vs కరమ్. శ్రేయ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కేకే రెడ్డి, సుధీర్ వేల్పుల, జే సేన్ సహా నిర్మాతలు. సాయికార్తీక్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రం నుంచి నేనే రావణ అనే పవర్ ఫుల్ పాటని విడుదల చేశారు. అర్జున్ కౌండిన్య, రోల్ రైడా కలసి పాడిన ఈ పాటకు రోల్ రైడా అందించిన లిరిక్స్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. అనీష్ మాస్టర్ కొరియోగ్రఫీ చాలాడిఫరెంట్ గా వుంది. వినగానే హత్తుకునే ఈ పాట ఇన్స్టెంట్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఈ చిత్రంలో కబీర్ సింగ్, షతాఫ్ ఫిగర్, సప్తగిరి, ఫ్రనయిత , గరిమా, సునయిన కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# నా చెయ్యి పట్టుకోవే... పాట విడుదల

వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే...' పాటను విడుదల చేశారు. 'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న విషయం ప్రేక్షకులకు తెలిసిందే. ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడారు. 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది. వరలక్ష్మి శరత్ కుమార్, సినిమాలో ఆమె కుమార్తెగా నటించిన నివేక్ష మీద ఈ పాటను తెరకెక్కించారు. కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాట చిత్రీకరణ చేశారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది.

# అందాల భామ సత్యభామ

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ లేటెస్ట్ మూవీ 'సత్యభామ' ఈ సినిమాకు సంబంధించిన కొత్త అప్ డేట్ అనౌన్స్ చేసింది మూవీ టీం. ఈ సినిమాను మే 17న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రిలీజ్ డేట్ పోస్టర్ తో పాటు గ్లింప్స్ ను కూడా రిలీజ్ చేశారు. పోస్టర్ లో కాజల్ అగర్వాల్ సీరియస్ లుక్ లో కనిపిస్తోంది. బ్యాక్ గ్రౌండ్ లో ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ మ్యాప్ కనిపిస్తోంది. తెలంగాణ స్టేట్ తో పాటు మహారాష్ట్ర బోర్డర్ కూడా ఉంది. మొత్తానికి పోస్టర్ ఆసక్తిని పెంచుతోంది. మేజర్, గూఢచారి చిత్రాలకు దర్శకుడిగా వ్యవహరించిన శశికిరణ్ తిక్కా ఈ సినిమాకు స్క్రీన్‌ప్లే కూడా అందిస్తున్నారు. అవురమ్ ఆర్ట్స్ బ్యానర్ పై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ యాక్షన్ మోడ్‌లో సీరియస్ క్యారెక్టర్ చేస్తున్నారు. ప్రకాశ్ రాజ్, నాగినీడు, హర్షవర్ధన్, రవివర్మ, అంకిత్ కొయ్య, సంపద ఇతర పాత్రలు పోషిస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.